ప్రత్యేక సంచిక

# సింగరేణీయుల సమాచారం

## "కార్మిక సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యత"
## ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు





శ్రీరాంపూర్ఏరియాలో జరిగిన సింగరేణీయుల ఆత్మీయసమ్మేళనంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుగారు (పైన) హాజరైన మహిళలు, కార్మికులు (క్రింది చిత్రం)




సంస్థ ఛైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌కు అంతర్జాతీయ స్థాయి ఆసియా పసిఫిక్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అవార్డు

# "సింగరేణి కార్మికులకు ఎంతచేసినా తక్కువే"

## ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె.చంద్రశేఖర్‌రావుగారు




ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు : వేదకపై ఆశీనులైన మంత్రులు, సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులు

సైనికులవలె పనిచేసే సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుగారు పేర్కొన్నారు. ఫిబ్రవరి 27వ తేదీన శ్రీరాంపూర్ ఏరియాలో స్థానిక ప్రగతి స్టేడియంలో ఏర్పాటుచేసిన సింగరేణీయుల ఆత్మీయసమ్మేళనం భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. సభావేదిక వద్ద 6 కొత్త గనులకు శంకుస్థాపన సూచకంగా శిలాఫలకాలను ఆవిష్కరించారు. మన సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ తెలంగాణా ఆవిర్భావం తర్వాత సంస్థ సాధించిన ప్రగతిని సభావేదికపై వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు తన ప్రసంగంలో సింగరేణి కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధిపై పలు హామీలను ప్రకటించారు. కారుణ్య నియామకాల ప్రక్రియ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. సంస్థను ప్రగతి బాటలో నడుపుతున్న సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ కృషిని ప్రత్యేకించి మెచ్చుకొన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తేలేదని స్పష్టంచేశారు. కొత్త క్వార్టర్ల నిర్మాణం చేపట్టాలనీ, కంపెనీ భూముల్లో ఇళ్లు నిర్మించుకొని నివసిస్తున్న కార్మికులకు పట్టాలు ఇప్పిస్తామని ప్రకటించారు. అంతకుముందు, ఆయన స్టేడియంకు వస్తున్నదారిలో కార్మికుల క్వార్టర్లను సందర్శించి వారి కుటుంబాలతో ముచ్చటించారు. ఆత్మీయ సమ్మేళనంలో మంత్రులు శ్రీ ఈటెల రాజేందర్, శ్రీ ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీ జోగు రామన్న, ఎం.పి.లు శ్రీమతి కవిత, శ్రీ బాల్క సుమన్‌తో పాటు సింగరేణి ప్రాంత ఎం.ఎల్.ఎ.లు, ఎం.ఎల్.సి.లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. సభా ఏర్పాట్లు భారీ ఎత్తున నిర్వహించగా అత్యధిక సంఖ్యలో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు దీనిలో పాల్గొన్నారు.



సభాస్థలికి సమీపంలో కార్మికుని క్వార్టర్‌ను సందర్శించిన సి.ఎం.



శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె.చంద్రశేఖర్‌రావు గారు



సింగరేణి అభివృద్ధిపై ప్రసంగిస్తున్న సంస్థ ఛైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్



ముఖ్యమంత్రి వర్యులకు జ్ఞాపికను అందజేస్తున్న సంస్థ ఛైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్

# సింగరేణీయుల సమాచారం

## లోపలి పేజీల్లో.....


| | |
|---|---|
| సింగరేణిలో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి పర్యటన | 2 |
| మన ఛైర్మన్ & ఎం.డి.కి ఆసియా పసిఫిక్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవార్డు | 3 |
| 2017-18లో సరికొత్త రికార్డులతో సింగరేణి ప్రగతి | 4 |
| తెలంగాణా ఆవిర్భావం తర్వాత అన్నింటా అత్యధిక వృద్ధిరేటు | 5 |
| సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి జాతీయ స్థాయిలో 5వ స్థానం | 6 |
| విజయవంతంగా కోల్ ఇండియా స్థాయి క్రికెట్ పోటీలు | 7 |
| "గ్రీవెన్స్ డే"లో అనేక సమస్యల పరిష్కారం | 8 |
| 50వ రక్షణ వారోత్సవాల బహుమతి ప్రధానోత్సవం | 9 |
| దేశసేవకు, బంగారు తెలంగాణ నిర్మాణానికి పునరంకితం | 10,11 |
| బెల్లంపల్లి ఏరియాలో భారత్ స్కౌట్స్ & గైడ్స్ ర్యాలీ | 12 |
| "మైనింగ్ టుడే" సింగరేణి స్టాలుకు బహుమతి | 13 |
| భూపాలపల్లిలో కమ్యూనిటీహాలు, కె.టి.కె.-3 గనికి భూమిపూజ | 14 |
| కార్మికులకు ప్రతీ ఆదివారం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు | 15 |
| స్ఫూర్తిదాయక కథనాలు | 16 |
| యువతకు ఉపాది అవకాశాలు, ఓల్వో వాహనాలపై శిక్షణ, ఆర్మీలో ఉద్యోగాలు | 17 |
| సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత ఉపాధి అవకాశ శిక్షణలు | 18 |
| ఆర్&ఆర్ యువకులకు వాలీబాల్ టోర్నీ, మందమర్రిలో మెగా వైద్య శిబిరం | 19 |
| కార్మిక కలం - గళం | 20 |


ముఖచిత్రం : శ్రీరాంపూర్‌లో జరిగిన సింగరేణీయుల ఆత్మీయసమ్మేళనంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కె.చంద్రశేఖర్‌రావు
లోపలికవర్ : ఆత్మీయసమ్మేళనం వార్త, చిత్రాలు
మూడవ కవర్ : సింగరేణి వ్యాప్తంగా ఉత్సాహపూరితంగా మహిళా దినోత్సవ వేడుకలు
చివరి కవర్ : ప్రగతి పథంలో సింగరేణి - వార్తా చిత్రాలు


ఎడిటర్ - ఇన్ - చీఫ్ : **శ్రీ జె.నాగయ్య**, జి.యం. (సి.డి.ఎన్), చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
కో-ఆర్డినేటింగ్ ఎడిటర్ : **బి.మహేష్**, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : **గణాశంకర్ పూజారి** సీనియర్ కమ్యూనికేషన్ ఆఫీసర్


## ఒక్కమాట....

### అభివృద్ధి ఫలాలు అందరికి

'నమస్తేసార్' అంటూ వినయంగా వంగి నాకు నమస్కరించాడు ఓ యువకుడు.

'నమస్కారం. నిన్ను నేను గుర్తు పట్టలేకపోయాను" అన్నాను.

"సర్ నేను సార్! ఈ పక్క గ్రామానికి చెందిన రైతు లింగయ్య కొడుకుని - జగదీషుని" నవ్వుతూ వివరించాడు అతను.

"ఓహ్! నువ్వా! జగదీష్! చాలాకాలం అయిందికదా నిన్నుచూసి వెంటనే గుర్తురాలేదు" అన్నాను.

"ఇదిగోండి సార్ స్వీటు, తీసుకోండి" అని స్వీటు అందించాడు.

"ఏమిటి విశేషం" అన్నాను.

"సార్, మీరు మా నిర్వాసిత గ్రామంలోని 10 మంది యువకుల్ని ఓల్వో ట్రైనింగ్‌కి బెంగుళూరు పంపారు కదాసార్. పోయిన నెల ట్రైనింగ్ పూర్తిచేసినం! మన ఓ.సి. గనిలో ఓ.బి. కాంట్రాక్టరు దగ్గర చాలా మందికి ఆపరేటర్‌గా పని ఇప్పించారు కదా సార్! అందుకే"

"చాలా సంతోషం!"

"ఇదంతా మీ దయే! సార్" అన్నాడు జగదీష్

"నాదయ కాదయ్యా! కంపెనీ అందించిన సహకారం!" అన్నాను

"అవునుసర్! మా భూములు తీసుకొని కంపెనీ ఇక మా మొఖమే చూడదనుకొన్నాం. కానీ మా గ్రామం అభివృద్ధికి కంపెనీ ఎంతో చేసింది. మెడికల్ క్యాంపులు పెట్టింది. చదువుకొనే పిల్లల్ని కంపెనీ స్కూలుల్లో చేర్చుకొంది. ఊర్లో రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు ఇచ్చింది. ముఖ్యంగా మాలాంటి వాళ్లకు ఉపాధి మార్గం చూపించింది. నిరుద్యోగులకు ఆర్మీ పోలీసు ఉద్యోగాలకు శిక్షణ, డ్రైవింగ్, డి.టి.పి. శిక్షణలు, అమ్మాయిలకు, టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్ శిక్షణలు ఇచ్చి ఉపాధి మార్గం చూపించింది. 5 ఏళ్ల కింద వ్యవసాయ కూలీ పని తప్ప ఇంకేదీ మాకు లేకుండేది. అందుకే పట్టణాలకు వలసపోతుండేవాళ్లం. ఈ రోజు మా ఊర్లో వాళ్లందరికి ఏదో ఒక ఉపాధి దొరుకుతోంది. ఇదంతా కంపెనీ దయ వల్లనే కదా సర్" అన్నాడు జగదీష్!

రెండేళ్ల క్రితం ఇక్కడ గనులు తెరవొద్దు అని గొడవచేసిన ఆ జగదీష్ ఇతనేనా అన్న ఆశ్చర్యం కలిగింది నాకు. అతనిలో ఎంత మార్పు. కంపెనీ అందిస్తున్న సహకారం వల్లనే ఇది సాధ్యమయ్యింది కదా అని మనసులో అనుకున్నాను.

"జగదీష్! అర్థమయ్యింది కదా! సింగరేణి రాక వలన గ్రామాలు పట్టణాలుగా అభివృద్ధి చెందుతాయె కానీ పాడైపోయేది ఏమీ లేదు. అలాగే ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయే తప్ప నష్టపోయేది ఏమిలేదు." అని అన్నాను.

"అవునుసర్! మొదట్లో మేము ఎంతో అపోహపడ్డాం! కంపెనీ తన అభివృద్ధే తాను చూసుకుంటుంది అనుకున్నాం. కానీ కంపెనీ తన అభివృద్ధితో పాటు మాలాంటి సమీపగ్రామాల ప్రాంతాల అభివృద్ధికి కూడా ఎంతో సహకరిస్తుందని అర్థం చేసుకొన్నాం. మీ కంపెనీ పది కాలాలపాటు ఇలాగే నిలవాలి సార్!' నమస్కరిస్తూ ధన్యవాదాలు చెప్పాడు జగదీష్!

"తనతో పాటు మీరు నేను మనమంతా సంతోషంగా ఉండాలన్నదే కంపెనీ ఉద్దేశం. జగదీష్" అన్నాను అతన్ని అప్యాయంగా దగ్గరకి తీస్తూ.

ఉత్పత్తి అయినా, సామాజిక బాధ్యత కార్యక్రమం అయినా సరే పూర్తి నిబద్ధతతో, అంకిత భావంతో నిర్వహిస్తే మంచి ఫలితాలు లభిస్తాయి. ఇది మనమంతా పరిగణలోనికి తీసుకొని పనిచేస్తే కంపెనీ ప్రగతి బాటలో ముందుకు సాగుతూనే ఉంటుంది.

జై సింగరేణి ! జైజై సింగరేణి !!

శ్రీ జె.నాగయ్య
చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్


ప్రచురణ : కమ్యూనికేషన్, ప్రజా సంబంధాల శాఖ, హైదరాబాద్. ఫోన్ : 040 - 23142151, ఎడిటర్ సెల్ : 94911 40128

# సింగరేణిలో కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ పర్యటన



కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ గారికి స్వాగతం పలుకుతున్న చైర్మన్&ఎం.డి.



ఎస్.టి.పి.పి. సర్వీస్ బిల్డింగును ప్రారంభిస్తున్న కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ గారు

కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ ఇటీవల సింగరేణి గనులను, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు. ఆయనతో పాటు సంస్థ చైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ మరియు డైరెక్టర్ (పా మరియు ఫైనాన్స్) శ్రీ జె.పవిత్రన్‌కుమార్, (ఇ&ఎం) శ్రీ ఎస్.శంకర్ డైరెక్టర్, డైరెక్టర్ (పి&పి) శ్రీ బి.బాస్కర్‌రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎస్.చంద్రశేఖర్ ఈ పర్యటనలో పాల్గొన్నారు.

రామగుండం-3 ఏరియా పరిధిలో గల ఓపెన్ కాస్ట్-2 గనిని శ్రీ సుశీల్ కుమార్ సందర్శించారు. గనిలో గల ఇన్‌పిట్ క్రషింగ్ అండ్ కన్వేయర్ పద్ధతిని 'వ్యూ పాయింట్' నుంచి పరిశీలించి ఈ గనికి సంబంధించిన విషయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్.జి.ఓ.సి.-1 గనిని ఆయన సందర్శించారు. గని లోపల గల డ్రాగ్‌లైన్ యంత్రాల పనితీరు, బొగ్గు ఉత్పత్తి, తదితర విషయాలను ఆసక్తితో తెలుసుకొన్నారు. సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌తో పాటు డైరెక్టర్ (ఫైనాన్స్&పా) శ్రీ జె.పవిత్రన్ కుమార్, డైరెక్టర్ (పి&పి) శ్రీ బి.భాస్కర్‌రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎస్.చంద్రశేఖర్‌లు గనికి సంబంధించిన వివిధ అంశాలపై ఆయనకు వివరించారు. వారితో పాటు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ జి.రాజేందర్ రెడ్డి, పి.ఓ. వీరస్వామి గనికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని బొగ్గు శాఖ కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్‌కు వివరించారు. ఓపెన్ కాస్ట్ గనుల ప్రాంతంలో దంపుయార్డులమీద విజయవంతంగా నిర్వహిస్తున్న ప్లాంటేషన్ గురించి వివరించారు. అనంతరం మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్‌కేంద్రాన్ని కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ సందర్శించారు. థర్మల్ విద్యుత్ కేంద్రం వద్ద డైరెక్టర్ ఇ&ఎం శ్రీ ఎస్.శంకర్, ఇ.డి. శ్రీ సంజయ్ కుమార్ సూర్, జి.ఎం. శ్రీ రాజేష్‌లు కేంద్ర బొగ్గు కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్‌కు, సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌కు స్వాగతం పలికారు. థర్మల్ విద్యుత్ కేంద్రంలో గల సర్వీస్ బిల్డింగును శ్రీ సుశీల్ కుమార్ ప్రారంభించారు. సింగరేణి విద్యుత్ కేంద్రం ప్రగతి సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఎస్.టి.పి.పి. మెయిన్ కంట్రోల్ రూంలో వారు గరిష్ఠ స్థాయిలో సాగుతున్న విద్యుత్ ఉత్పత్తిని స్వయంగా పరిశీలించారు. కోలిండియాలో ఏ ఇతర బొగ్గు సంస్థలో కూడా లేని విధంగా సింగరేణిలో థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించడం, విజయవంతంగా నడుస్తూ జాతీయ స్థాయిలో 4వ ర్యాంకులో నిలవడం గురించి ఎస్.టి.పి.పి. అధికారులు బొగ్గుశాఖ కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం గురించి పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఇ.డి. శ్రీ సంజయ్ కుమార్ సూర్, చీఫ్ ఓ&ఎం శ్రీ జె.ఎన్.సింగ్‌లు వివరాలు తెలిపారు. అనంతరం కొత్తగా నిర్మించనున్న మరో 800 మెగావాట్ల ప్లాంటుకు సంబంధించిన వివరాలను సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ కేంద్ర బొగ్గు కార్యదర్శికి వివరించారు. ఆ తర్వాత పర్యటన ముగించుకొని కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి హైద్రాబాద్ తిరిగి పయనమయ్యారు. ●



ఆర్.జి.-3లో శ్రీ సుశీల్ కుమార్ గారికి స్వాగతం పలుకుతున్న డైరెక్టర్ (ఫైనాన్స్&పా) శ్రీ జె.పవిత్రన్‌కుమార్



చైర్మన్‌తో పాటు వివరాలు తెలుపుతున్న డైరెక్టర్లు శ్రీ బి.భాస్కర్‌రావు, శ్రీ ఎస్.చంద్రశేఖర్

# మన ఛైర్మన్ &ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌కు ప్రతిష్ఠాత్మక ఆసియా పసిఫిక్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్-2018 అవార్డు




మన ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ స్థాయి "ఆసియా పసిఫిక్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్-2018" అవార్డును అందుకున్నారు. ప్రముఖ ఎంటర్ ప్రైజెస్ ఏషియా సంస్థ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జె.డబ్ల్యు. మారియట్ హోటల్‌లో ఏప్రిల్ 13వ తేదీ రాత్రి నిర్వహించిన బహుమతీ ప్రధానోత్సవ వేడుకల్లో ఆయన ఈ అవార్డును కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ వి.కె.సింగ్ నుండి అందుకున్నారు. ఆసియాలో గల వివిధ ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల పనితీరును అధ్యయనం చేసిన ఈ సంస్థ వారు మైనింగ్ అండ్ ఎనర్జీ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభావంత నాయకత్వం, అసమానమైన కృషితో చేసిన వ్యాపారాభివృద్ధికి గుర్తింపుగా ఈ అవార్డును శ్రీ ఎన్.శ్రీధర్ అందజేసినట్లు ప్రకటించారు. అత్యుత్తమ పనితీరు, అంకితభావం, ప్రతిభావంతమైన నాయకత్వంతో సింగరేణి సంస్థను జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపిన సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌కు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభావంతులైన వారికి ఇచ్చే ప్రతిష్ఠాత్మక "ఆసియా పసిఫిక్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్-2018 అవార్డు"ను అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా ఎంటర్ ప్రైజెస్ ఏషియా సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు.

### తన ప్రతిభతో సింగరేణిని జాతీయ స్థాయిలో అగ్రశ్రేణిలో నిలిపినందుకు లభించిన పురస్కారం

తెలంగాణా రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 2015 జనవరి నెలలో సింగరేణి సి&ఎం.డిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఎన్.శ్రీధర్ సింగరేణి సంస్థను దేశంలోనే ఒక అత్యుత్తమ కంపెనీగా తీర్చిదిద్దాదానికి అహర్నిశలు శ్రమించారు. ఆయన చేసిన కృషి ఫలించి సింగరేణి సంస్థ 2015-16లో 15 శాతం వృద్ధి రేటును నమోదు చేసి దేశంలోని ఏ ప్రభుత్వ పరిశ్రమ సాధించని అరుదైన ఘనతను స్వంతం చేసుకొంది. ఇదే ఒరవడితో 2016-17, 2017-18లలో కూడా ఉత్పత్తి, బొగ్గు రవాణా, లాభాల్లో కొత్త రికార్డులను నెలకొల్పింది.

శ్రీ ఎన్.శ్రీధర్ సారథ్యంలో 2017-18లో సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా 6.2 శాతం వృద్ధితో 646 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 26.9 శాతం వృద్ధితో 396 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓ.బి. తొలగింపు, 203.8 శాతం వృద్ధితో 1200 కోట్ల రూపాయల లాభాలు, 27.8 శాతం వృద్ధితో 22,667 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించి సరికొత్త రికార్డులు నెలకొల్పింది. అంతేకాదు సంస్థ వ్యాపారాభివృద్ధిలో భాగంగా సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయడంలో ఆయన ప్రత్యేక కృషి సలిపారు. 2016 ఆగష్టులో ఈ ప్లాంటును జాతికి అంకితం చేయగా ఏడాది కాలంలోనే ఇది జాతీయ స్థాయిలో అత్యధిక పి.ఎల్.ఎఫ్. సాధిస్తూ 5వ స్థానంలో నిలిచింది. దీని వెనక శ్రీ ఎన్.శ్రీధర్ చూపిన చొరవ, అసమాన సారథ్య ప్రతిభ దాగి ఉన్నాయి. వందల కోట్ల రూపాయలతో వినూత్న కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, కోట్లాది రూపాయలతో సమీప గ్రామాల్లో మౌళిక సదుపాయల కల్పన వంటివి చేపట్టారు. చక్కని పారిశ్రామిక సంబంధాలు గల సంస్థగా సింగరేణికి మంచి పేరు తెచ్చారు. ఈ అంశాలను పరిగణలోనికి తీసుకున్న ఎంటర్ ప్రైజ్ ఏషియా సంస్థ వారు శ్రీ ఎన్.శ్రీధర్‌ను ఈ అంతర్జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేశారు.

### ఇది సమిష్టి కృషికి గుర్తింపు : సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్

అంతర్జాతీయ అవార్డు స్వీకరించిన సందర్భంగా సి&ఎం.డి శ్రీ ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం వెనుక తనతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకుల సమిష్టి కృషి దాగి ఉందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందించిన చక్కని సహకారం కూడా సంస్థ ప్రగతికి దోహదం చేసిందని పేర్కొంటు అందరికి తన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డు తనతో పాటు సింగరేణీయులందరికి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.

# 2017-18లో సరికొత్త రికార్డులతో సింగరేణి పురోగమనం





సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ 2017-18 ఆర్థిక సంవత్సరంలో వివిధ విభాగాల్లో తన విశేషమైన కృషితో అనేక సరికొత్త ఆల్ టైం రికార్డులు నెలకొల్పింది. గత ఏడాదితో పోలిస్తే వివిధ విభాగాల్లో తన సత్తాను చాటుతూ గణనీయమైన వృద్ధిని సాధించింది. సంస్థ ఛైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారి సారథ్యంలో సంస్థ డైరెక్టర్ల పర్యవేక్షణ, అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్ల సమిష్టి కృషి ఫలితంగా మన సంస్థ ఈ ఏడాది కూడా అన్ని విభాగాలలో ఆల్ టైం రికార్డులతో ముందుకు సాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కె.చంద్రశేఖర్ రావుగారు సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌కు, సింగరేణీయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

సింగరేణి తన చరిత్రలోనే ఆల్ టైం రికార్డుగా 2017-18లో 646 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసింది. 2016-17లో 608 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిపిన సింగరేణి, 2017-18లో 646 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి గత ఏడాదిపై 6.2 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఓవర్ బర్డెన్ తొలగింపులో గత ఏడాదిపై 26.9 శాతం వృద్ధి రేటును నమోదు చేస్తూ 396 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించి మరో రికార్డును నెలకొల్పింది. అలాగే గత 2016-17లో 17,743 కోట్ల రూపాయల టర్నోవర్ జరిపిన కంపెనీ ఈ ఏడాది దీనికి అదనంగా సుమారు 5 వేల కోట్ల రూపాయల అమ్మకాలను చేర్చి మొత్తం మీద 22,667 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించింది. ఇది గత ఏడాది అనగా 2016-17లో జరిగిన టర్నోవర్ కన్నా ఇది 27.8 శాతం అధికం. ఈ నేపథ్యంలో సంస్థ భారీగా తన లాభాలను పెంచుకోగలిగింది. 2016-17లో 395 కోట్ల రూపాయల లాభం ఆర్జించిన కంపెనీ ఈ ఆర్థిక సంవత్సరంలో (2017-18) 1200 కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించి మరో ఆల్ టైం రికార్డు సృష్టించింది. గత ఏడాది సాధించిన దానికన్నా 203 శాతం అధికంగా లాభాలను సాధించడం గమనార్హం.

















# తెలంగాణా ఆవిర్భావం తర్వాత అన్ని విభాగాల్లో అత్యధిక వృద్ధి రేటు



తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం తర్వాతనే సింగరేణి సంస్థ తనదైన సత్తాను చాటుతూ దేశంలోనే అగ్రగామి సంస్థల్లో ఒకటిగా వెలుగొందుతోంది. తెలంగాణా రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత సింగరేణి సంస్థను దేశంలోనే ఒక ఆదర్శవంతమైన కంపెనీగా తీర్చిదిద్దాలని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్‌రావు గారు సంస్థపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ సంస్థను అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి సహకారించారు. సంస్థ సి&ఎం.డి శ్రీ ఎన్.శ్రీధర్ సారథ్యంలో కంపెనీ ఉద్యోగులు, కార్మికులు అంకిత భావంతో చేసిన కృషి ఫలితంగానే సింగరేణి గణనీయమైన వృద్ధిరేటును నమోదు చేయగలిగింది. దీనికి ఉదాహరణగా ఈ క్రింది గణాంకాలను పేర్కొనవచ్చు.

| క్ర.సం. | విభాగం | తెలంగాణా రాక పూర్వం 2013-14 సం॥లో | ఈ ఏడాది 2017-18 సం॥లో | సాధించిన వృద్ధి శాతం |
|---|---|---|---|---|
| 1 | బొగ్గు రవాణా | 479 లక్షల టన్నులు | 646 లక్షల టన్నులు | 34.8 శాతం |
| 2 | బొగ్గు ఉత్పత్తి | 504 లక్షల టన్నులు | 620 లక్షల టన్నులు | 22.9 శాతం |
| 3 | ఓ.బి. తొలగింపు | 169 మి.క్యూ.మీ. | 396 మి.క్యూ.మీ. | 134.6 శాతం |
| 4 | అమ్మకాలు | రూ॥ 11,928 కోట్లు | రూ॥ 22,667 కోట్లు | 90 శాతం |
| 5 | లాభాలు | రూ॥ 419 కోట్లు | రూ॥ 1200 కోట్లు | 186.4 శాతం |
















## రానున్న ఐదేళ్లలో 12 వేల కోట్లతో అభివృద్ధి ప్రణాళికలు : సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్

గత 4 సంవత్సరాలలో సాధించిన అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకొంటూ రానున్న 5 ఏళ్ల కాలంలో సుమారు 12 వేల కోట్ల రూపాయల భారీ వ్యయంతో అభివృద్ధి ప్రణాళికలను అమలు జరుపనున్నామని సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ప్రకటించారు. రానున్న ఐదేళ్లకాలంలో 13 కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తామనీ, తద్వారా ప్రస్తుతం చేస్తున్న 650 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి 850 లక్షల టన్నుల స్థాయికి చేరుకొంటుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రస్తుత 22,667 కోట్ల రూపాయల టర్నోవర్ మరో 5 ఏదేళ్లలో 34,000 కోట్ల రూపాయలకు చేరుకుంటుందని వివరించారు.

## సింగరేణిలో దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్‌రావు గారు సింగరేణి కార్మికులపై గల ప్రత్యేక అభిమానం, వారి కృషిపట్ల గౌరవంతో అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఆదేశించగా వాటిని కంపెనీలో విజయవంతంగా అమలుజరుపుతున్నామని సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీదర్ పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు దేశంలో మరే బొగ్గు పరిశ్రమలోను కనిపించవని ఆయన తెలిపారు.

కారుణ్య నియామకాల అమలు, మ్యాచింగ్ గ్రాంటును పదిరెట్లు పెంచి పంపిణీ చేయడం, సింగరేణి కార్మికుల తల్లి దండ్రులకు కూడా సూపర్ స్పెషాలిటీ వైద్యం, కార్మికుల స్వంత ఇంటి నిర్మాణానికి 10 లక్షల రుణంపై వడ్డీ చెల్లింపు పథకం, కార్మికుల క్వార్టర్లకు ఏ.సి. సౌకర్యం ఏర్పాటు, ఐ.ఐ.టి., ఐ.ఐ.యం.లలో ఉన్నత డిగ్రీలు చదివే కార్మికుల పిల్లలకు కంపెనీ ద్వారా ఫీజులు చెల్లింపు, లాభాల బోనస్‌ను 25శాతానికి పెంచి కార్మికులకు అందజేయడం, పండుగలకు ఇచ్చే అడ్వాన్సును భారీగా పెంచి పంపిణీ చేయడం, తెలంగాణా కోసం పాటు పడిన సింగరేణీయులందరికీ 2014 నుండి తెలంగాణా ఇంక్రిమెంటు అమలు జరపడం, మెడికల్ అన్‌ఫిట్ కేసులలో ఉద్యోగం వద్దనుకొనే వారికి ఏకమొత్తంగా రూ॥ 25 లక్షల చెల్లింపు లేదా నెలకు 25 వేల చెల్లింపు పథకం, అన్ని గనుల్లో క్యాంటీన్ల ఆధునీకరణ, అంబేద్కర్ జయంతి, రంజాన్, క్రిష్టమస్ పండుగలను సెలవు దినాలుగా ప్రకటించడం వంటివి అమలు జరుపుతున్నామన్నారు. తెలంగాణా బిడ్డలకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల ఆదేశంపై సింగరేణి సంస్థలో ఖాళీలను గుర్తించి 7,200 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించామనీ, అలాగే 2,718 మంది బదిలీ వర్కర్లను ఒకే సారిగా జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# జాతీయ స్థాయిలో 5వ స్థానం సాధించిన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం






**మంచిర్యాల జిల్లా, జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం మార్చి నెల నాటికి అత్యధిక వార్షిక స్టేషన్ పి.ఎల్.ఎఫ్. 91.1 శాతం సాధించి జాతీయ స్థాయిలో 5వ ర్యాంకును కొనసాగిస్తూ తన సామర్థ్యాన్ని చాటుకొంది. దేశంలో అతిచిన్న వయసు గల ఈ థర్మల్ విద్యుత్ కేంద్రం జాతీయ స్థాయిలోని దాదాపు 500 థర్మల్ విద్యుత్ కేంద్రాలలో అత్యధిక పి.ఎల్.ఎఫ్.సాధించిన 25 స్టేషన్ల జాబితాలో 5వ స్థానంలో నిలవడం గమనార్హం.**

దేశంలో దాదాపు 500 వరకూ థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఉండగా, కేవలం 18 నెలల పిన్న వయసు గల మన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం 5వ స్థానంలో నిలవడం మనందరికి గర్వకారణం. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ ఆథారిటీ వారు జాతీయ స్థాయిలో విడుదల చేసే అత్యుత్తమ 25 థర్మల్ విద్యుత్ కేంద్రాల జాబితాలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం గత 3 నెలల కాలంగా కూడా 5వ స్థానంలో కొనసాగుతోంది. ఎన్నో ఏళ్లుగా థర్మల్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న ఏ.పి.జెన్.కో., టీ.జెన్.కో., ఎన్.టి.పి.సి. సంస్థలు సాధించని ఘనతను సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం సాధించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. మార్చి నెల నాటికి టి.జెన్.కో 74.7 శాతం, ఏ.పి.జెన్.కో 71.6 శాతం, ఎన్.టి.పి.సి. 78.5 శాతం పి.ఎల్.ఎఫ్. సాధించగా సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం 91.1 శాతం పి.ఎల్.ఎఫ్. సాధించింది.

మార్చి నెలతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం 9,575 మిలియను యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసి, దీనిలో 9,004 మిలియను యూనిట్ల విద్యుత్తును గజ్వేలులోని పవర్‌గ్రిడ్‌కు సరఫరా చేసింది. పెరిగిన రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ విధంగా సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తన పాత్రను సమర్థంగా నిర్వహించిందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో ఈ కేంద్రం సుమారు 400 కోట్ల రూపాయల లాభం ఆర్జించింది.

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఇతర విద్యుత్ సంస్థల కన్నా తక్కువ ధరకే రాష్ట్ర డిస్కంలకు విద్యుత్తును సరఫరా చేయడం మూలంగా వారికి దాదాపు 1,000 కోట్ల రూపాయల వరకూ ఆదా అయింది. 24 గంటల విద్యుత్ సరఫరాకు పూనుకున్న రాష్ట్రానికి సింగరేణి విద్యుత్ కూడా మంచి చేయూత నిచ్చిందని పేర్కొనవచ్చు.

## మరో 5 ఏళ్లలో సింగరేణి నుంచి 2500 మెగవాట్ల విద్యుత్తు

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తన సామర్థ్యం మేరకు విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ జాతీయ స్థాయిలో 5వ స్థానానికి ఎదగడంపై సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ తన హర్షం ప్రకటిస్తూ ఉద్యోగులు, అధికారులకు అభినందనలు తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్‌రావు ఆదేశాలపై ఇక్కడ నిర్మించనున్న మరో 800 మెగావాట్ల ప్లాంటు నిర్మాణానికి సన్నాహాలను వేగవంతం చేశామనీ, మే నెల నుండి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. దీనితోపాటు మరో 500 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే సోలార్ పవర్ ప్లాంటులను సింగరేణి వ్యాప్తంగా నెలకొల్పుతున్నామని తెలిపారు. తద్వారా మరో 5 సంవత్సరాలలో సింగరేణి సంస్థ నుండి మొత్తం 2500 మెగావాట్ల విద్యుత్తును రాష్ట్రానికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రకటించారు.


సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఉద్యోగులు, అధికారులు

# విజయవంతంగా కోల్ ఇండియా స్థాయి క్రికెట్ పోటీలు




పోటీలు ప్రారంభిస్తున్న శ్రీ జె.పవిత్రన్‌కుమార్ డైరెక్టర్ (ఫైనాన్స్&పా)



బ్యాటింగ్‌తో తొలిమ్యాచ్ ప్రారంభించిన డైరెక్టర్ (ఫైనాన్స్&పా)

8వ కోలిండియా స్థాయి ఇంటర్ కంపెనీ టి-20 క్రికెట్ టోర్నమెంటుకు ఈ సారి సింగరేణి సంస్థ ఆతిథ్యం ఇచ్చింది. డైరెక్టర్ పా శ్రీ జె.పవిత్రన్ కుమార్ సారథ్యంలో రామగుండం-1, రామగుండం-2 ఏరియాల్లో ఈ పోటీల నిర్వహణకు కంపెనీ భారీ ఏర్పాట్లు చేసింది. జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. రామగుండం-1 ఏరియా జి.యం. శ్రీ వి.విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గోదావరి ఖనిఓని జవహార్‌లాల్‌నెహ్రూ స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అలాగే రామగుండం-2 ఏరియాలోని అబ్దుల్‌కలాం స్టేడియంను కూడా ఏరియా జి.యం. శ్రీ వి.విజయబాబు ఆధ్వర్యంలో జాతీయ స్థాయి క్రీడలకు తగిన విధంగా తీర్చిదిద్దడం జరిగింది. ఇక్కడ ఏర్పాటు చేసిన టార్ఫ్‌పిచ్‌ని డైరెక్టర్ పా శ్రీ జె.పవిత్రన్ కుమార్ ఇటీవల ప్రారంభించారు. కాగా 7వ తేదీ నుండి 11 వ తేదీ వరకు నిర్వహించిన ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు కంపెనీల నుండి మొత్తం 10 జట్లు పాల్గొన్నాయి. వీటిలో ఎన్.సి.ఎల్. (సింగ్రోలీ), సి.సి.ఎల్. (రాంచీ), డబ్ల్యు.సి.ఎల్. (నాగపూర్), బి.సి.సి.ఎల్. (దన్‌బాద్), ఇ.సి.ఎల్. (శాంక్టోరియా), ఎస్.ఇ.సి.ఎల్. (బిలాస్‌పూర్), సి.యం.పి.డి.ఐ.ఎల్ (రాంచీ), ఎం.సి.ఎల్. (సంబల్‌పూర్), సి.ఐ.ఎల్. (కోల్‌కత్త) మరియు అతిథ్య సింగరేణి కాలరీస్ జట్టు పాల్గొన్నాయి. 7వ తేదీన జరిగిన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ (పా మరియుఫైనాన్స్) శ్రీ జె.పవిత్రన్ కుమార్ హాజరయ్యారు. వీరికి నిర్వహకులు ఘన స్వాగతం పలికారు. కోలాట బృందం, స్కౌట్స్ అండ్ గైడ్స్ ముఖ్య అతిథితో పాటు ఇతర అతిథులకు ఘన స్వాగతం పలికారు. ముందుగా ముఖ్య అతిథి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం 10 క్రికెట్ జట్లు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్‌లో గౌరవవందనం స్వీకరించారు. ఆ తర్వాత, క్రీడా స్ఫూర్తితో పోటీలో పాల్గొంటామని జట్లతో ప్రతిజ్ఞ స్వీకరించారు. ఆ తర్వాత జరిగిన ప్రారంభోత్సవ సభా కార్యక్రమంలో డి.జి.యం. (పర్సనల్) శ్రీ హనుమంతరావు స్వాగతం పలికారు. ఫైనల్స్‌లో ఇ.సి.ఎల్. జట్టు, డబ్ల్యు.సి.ఎల్. జట్టుపై గెలుపొంది ఛాంపియన్‌గా నిలిచింది. ఆతిథ్య సింగరేణి జట్టు, 3వ స్థానం దక్కించుకుంది. బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా శ్రీ బి.భాస్కర్‌రావు డైరెక్టర్ (పి&పి), శ్రీ ఎస్.చంద్రశేఖర్ డైరెక్టర్ (ఆపరేషన్స్), గుర్తింపు సంఘం నాయకులు శ్రీ మిర్యాల రాజిరెడ్డి, ప్రాతినిధ్య సంఘ నాయకులు శ్రీ గట్టయ్య, అధికారుల సంఘం నాయకులు శ్రీ కృష్ణప్రసాద్, జి.ఎం. పర్సనల్ (సి.ఎస్.ఆర్. &వెల్ఫేర్) శ్రీ మసూద్ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.



సావనీర్‌ను విడుదల చేస్తున్న అతిథులు



విజేతలతో మన డైరెక్టర్లు శ్రీ బి.భాస్కర్‌రావు, శ్రీ ఎస్.చంద్రశేఖర్



రసవత్తరంగా సాగిన పోటీలు

# గ్రీవెన్స్ డేలో అనేక సమస్యల పరిష్కారం



మందమర్రి ఏరియాలో గ్రీవెన్స్ డే



శ్రీరాంపూర్ ఏరియాలో గ్రీవెన్స్ డే

**సంస్థ ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఆదేశంపై కార్మికుల సౌకర్యం కోసం ప్రారంభించిన "మీ కోసం - మీ చెంతకు" కార్యక్రమం కొనసాగింపుగా అన్ని ఏరియాలలో డైరెక్టర్ (పా మరియు ఫైనాన్స్) శ్రీ జె.పవిత్రన్ కుమార్, ఐ.ఆర్.ఎస్. సారథ్యంలో "గ్రీవెన్స్ డే" 2వ విడత కార్యక్రమాన్ని జనవరి నెల చివరి వారంలో విజయవంతంగా నిర్వహించారు. కార్మికులు నేరుగా డైరెక్టర్ ఫైనాన్స్‌కు సమస్యలను విన్నవించడం, పరిష్కరించుకోవడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. మొదటి విడత 'గ్రీవెన్స్ డే'లో 80 శాతం పైగా సమస్యలు పరిష్కరించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కార్మికుల నుండి విశేష స్పందన లభించింది.**

కార్మికుల నుండి నేరుగా సమస్యలు స్వీకరించి పరిష్కరించే "గ్రీవెన్స్ డే" రెండవ విడత కార్యక్రమం డైరెక్టర్ పా శ్రీ జె.పవిత్రన్ కుమార్ సారథ్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. శ్రీరాంపూర్ ఏరియాలో జనవరి 24వ తేదీన జరిగిన 'గ్రీవెన్స్ డే' లో డైరెక్టర్ పి&పి శ్రీ భాస్కర్‌రావు, జి.యం. శ్రీ ఎస్.డి.ఎం.సుభాని పాల్గొన్నారు. రామగుండం-2 ఏరియాలో జనవరి 22వ తేదీన, భూపాలపల్లిలో 23వ తేదీన, మందమర్రిలో 24వ తేదీన 'గ్రీవెన్స్ డే' నిర్వహించగా కార్మికులు తమ సమస్యలను డైరెక్టర్ పా కు విన్నవించారు. రామగుండం-2 ఏరియాలో జి.ఎం. శ్రీ డబ్ల్యు.విజయబాబు, మందమర్రిలో జనరల్ మేనేజర్లు శ్రీ కె.రవిశంకర్ (బెల్లంపల్లి), శ్రీ యం.రాఘవులు (మందమర్రి), భూపాలపల్లిలో జి.యం. పి.కొండయ్యతో పాటు జి.యం. (పర్సనల్)లు శ్రీ మురళీ సాగర్‌కుమార్, శ్రీ బసవయ్య, కార్పొరేట్ పర్సనల్ శాఖల అధికారులు పాల్గొన్నారు. గత నవంబర్ 'గ్రీవెన్స్ డే' లో 1200 సమస్యలు రాగా వీటిలో 839 సమస్యలు పరిష్కరించామని, మిగిలిన సమస్యలను కూడా వెంటనే పరిష్కరించడం జరుగుతుందని, కార్మికుల నుంచి మంచి స్పందన ఉన్నందున దీనిని ఇకపై కూడా నిర్వహిస్తామని డైరెక్టర్ పా మరియు ఫైనాన్స్ శ్రీ జె.పవిత్రన్‌కుమార్ ఐ.ఆర్.ఎస్. తెలిపారు.



కొత్తగూడెంలో



రామగుండం రీజియన్‌లో



ఇల్లందులో



భూపాలపల్లి ఏరియాలో

ఏరియాలలో జరిగిన "గ్రీవెన్స్ డే"లలో సమస్యలు స్వీకరిస్తున్న శ్రీ జె.పవిత్రన్‌కుమార్ ఐ.ఆర్.ఎస్. డైరెక్టర్ (పా & ఫైనాన్స్)

# 50వ రక్షణ వారోత్సవాల బహుమతి ప్రధానోత్సవం



రక్షణ వారోత్సవాల సావనీర్‌ను విడుదల చేస్తున్న అతిథులు



ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తున్న ముఖ్య అతిథి

**రక్షణవారోత్సవాల బహుమతి ప్రదానోత్సవం రామగుండం-1 ఏరియాలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆర్.జి.-1 ఏరియా జి.ఎం. శ్రీ వి.విజయపాల్‌రెడ్డి సారథ్యంలో ఈ ఉత్సవం కోసం భారీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఒక ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. నాటి డిప్యూటీ డి.యం.ఎస్. శ్రీ ఎస్.కె.దత్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.**

50వ వార్షిక రక్షణ వారోత్సవాల ముగింపు ఉత్సవం రామగుండం-1 ఏరియా ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జనవరి 23వ (మంగళవారం) తేదీన ఘనంగా నిర్వహించారు. ఏరియా జి.ఎం. శ్రీ వి.విజయపాల్‌రెడ్డి సభకు స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ శ్రీ ఎస్.కె.దత్తా హాజరయ్యారు. కార్యక్రమానికి డైరెక్టర్ (పా మరియు ఫైనాన్స్) శ్రీ జె.పవిత్రన్ కుమార్ అధ్యక్షత వహించారు. రక్షణ నివేదికను జి.యం. సేఫ్టీ శ్రీ వసంత్ కుమార్ సమర్పించారు. కార్యక్రమంలో శ్రీ డైరెక్టర్ (పి&పి) బి.భాస్కరరావ్, డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ యస్.చంద్రశేఖర్, డైరెక్టర్ (ఇ&ఎం) శ్రీ ఎస్.శంకర్, డి.యం.ఎస్.లు శ్రీ విజయ్‌కుమార్, శ్రీ నర్సయ్య, అధికారుల సంఘం నాయకులు శ్రీ జి.కృష్ణప్రసాద్, కార్మిక సంఘాల నాయకులు శ్రీ బి.వెంకట్రావు, శ్రీ గట్టయ్య తమ సందేశం ఇచ్చారు. అనంతరం ఉత్తమ కార్మికులు, ఉత్తమ ఓపెన్‌కాస్ట్ గనులు, భూగర్భ గనులు, డిపార్ట్‌మెంట్‌లకు వివిధ విభాగాల కింద బహుమతులను అందజేశారు.

**ఉపరితల గనులలో :-**

| క్ర.సం. | గ్రూప్ | ప్రథమ బహుమతి | ద్వితీయ బహుమతి |
|---|---|---|---|
| 1 | గ్రూప్-1 | ఆర్.జి.ఓ.సి.-1 రామగుండం-3 ఏరియా | జె.వి.ఆర్. ఓ.సి.-1 కొత్తగూడెం ఏరియా |
| 2 | గ్రూప్-2 | డోర్లీ ఓ.సి.-1 బెల్లంపల్లి ఏరియా | జె.కె.-5 ఓ.సి. ఇల్లందు ఏరియా |

**భూగర్భ గనులలో :-**

| క్ర.సం. | గ్రూప్ | ప్రథమ బహుమతి | ద్వితీయ బహుమతి |
|---|---|---|---|
| 1 | గ్రూప్-1 | అడ్రియాల షాఫ్ట్ ప్రాజెక్ట్ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా | వి.కె.-7 ఇంక్లైన్ కొత్తగూడెం ఏరియా |
| 2 | గ్రూప్-2 | ఆర్.కె.-7 ఇంక్లైన్ శ్రీరాంపూర్ ఏరియా | జి.డి.కె.-10 ఇంక్లైన్ అడ్రియాల ప్రాజెక్ట్ |
| 3 | గ్రూప్-3 | జి.డి.కె.-2&2ఎ ఇంక్లైన్ రామగుండం-1 ఏరియా | పి.వి.కె.-5 ఇంక్లైన్ కొత్తగూడెం ఏరియా |
| 4 | గ్రూప్-4 | శ్రీరాంపూర్-1 ఇంక్లైన్ శ్రీరాంపూర్ ఏరియా | కె.కె.-5 ఇంక్లైన్ మందమర్రి ఏరియా |
| 5 | గ్రూప్-5 | ఆర్.కె.-1ఎ ఇంక్లైన్ మందమర్రి ఏరియా | ఆర్.కె.-8 ఇంక్లైన్ శ్రీరాంపూర్ ఏరియా |

**డిపార్ట్‌మెంట్‌లలో :-**

| క్ర.సం. | డిపార్ట్‌మెంట్లలో | ప్రథమ బహుమతి | ద్వితీయ బహుమతి |
|---|---|---|---|
| 1 | సి.హెచ్.పి.లు | కొండాపూర్ సి.హెచ్‌పి. మణుగూరు ఏరియా | ఓ.సి.-1 సి.హెచ్.పి. రామగుండం-3 ఏరియా |
| 2 | వర్కషాప్స్ | మందమర్రి వర్క్‌షాప్ | మణుగూరు వర్క్‌షాప్ |
| 3 | సబ్‌స్టేషన్స్ | మందమర్రి ఏరియా | |
| 4 | ఎం.వి.టి.ఎస్. | ఎంవిటిసి, కొత్తగూడెం | ఎంవిటిసి, మందమర్రి |
| 5 | ఆసుపత్రులు | సెక్టర్-3 డిస్పెన్సరీ రామగుండం-3 | ఏరియా హాస్పిటల్ భూపాలపల్లి ఏరియా |





బహుమతి ప్రధానోత్సవ వేడుక దృశ్యాలు

# దేశ సేవకు, బంగారు తెలంగాణ


హైద్రాబాద్ సింగరేణి భవన్‌పై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్

సింగరేణి వ్యాప్తంగా 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. హైద్రాబాద్ సింగరేణి భవన్‌లో సంస్థ ఛైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్. జాతీయ పతకాన్ని ఆవిష్కరించి తమ సందేశమిచ్చారు. దేశాభివృద్ధికి, బంగారు తెలంగాణ నిర్మాణానికి సింగరేణి సంస్థ పురంకితమై కృషి చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం కూడా ఉత్తమ పనితీరుతో జాతీయ స్థాయిలో 5వ స్థానంలో నిలిచిందని, ఇదే ఒరవడితో సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణాలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలవాలని పిలుపునిచ్చారు. ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. కార్పోరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన సెంట్రల్ ఫంక్షన్‌లో ముఖ్య అతిథిగా డైరెక్టర్ (ఫైనాన్స్ మరియు పా) శ్రీ జె.పవిత్రన్ కుమార్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మార్చ్‌పాస్ట్‌లో గౌరవ వందనం



ఉత్తమ కార్మికులను సన్మానిస్తున్న డైరెక్టర్ పా శ్రీ జె.పవిత్రన్‌కుమార్


ఉత్తమ సింగరేణీయులతో ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు



మణుగూరులో


బెల్లంపల్లిలో



రామగుండం - 1 లో


ఇల్లందులో

# నిర్మాణానికి పునరంకితమవుదాం

స్వీకరించారు. డైరెక్టర్ (ఇ&యం) శ్రీ యస్.శంకర్, డైరెక్టర్ (పి&పి) శ్రీ బి.భాస్కర్‌రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ యస్.చంద్రశేఖర్, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ బి.వెంకట్రావు, అధికారుల సంఘం నాయకులు శ్రీ జి.కృష్ణప్రసాద్ అతిథులుగా పాల్గొన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ అధికారులు, ఉత్తమ సింగరేణీయులను ఘనంగా సన్మానించారు. వివిధ ఏరియాలలో ఏరియా జనరల్ మేనేజర్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించి ఉత్తమ కార్మికులను సన్మానించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (జైపూర్), నైనీ బ్లాకు కార్యాలయం (ఒడిస్సా)లో కూడా గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అన్ని ఏరియాలలో గుర్తింపు, ప్రాతినిథ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తియుత నృత్యాలు, విచిత్ర వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి.



సందేశమిస్తున్న ఛైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్.



రామగుండం - 3 లో



కొత్తగూడెంలో




రామగుండం - 2 లో




శ్రీరాంపూర్‌లో




మందమర్రిలో




భూపాలపల్లిలో

# బెల్లంపల్లి ఏరియాలో భారత్ స్కౌట్స్ & గైడ్స్ డిస్ట్రిక్ట్ ర్యాలీ


హ్యాండ్‌బుక్ ఆవిష్కరిస్తున్న శ్రీ బి.భాస్కర్‌రావు, డైరెక్టర్ (పి&పి)


డిస్ట్రిక్ట్ ర్యాలీలో పయనీరింగ్ యాక్టివిటీస్

భారత స్కౌట్స్&గైడ్స్, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఏరియా గోలేటి టౌన్‌షిప్‌లోని శ్రీ భీమన్న స్టేడియంలో మార్చి 12వ తేదీ నుండి 16 వరకూ 'సింగరేణి డిస్ట్రిక్ట్ ర్యాలీ' నిర్వహించారు. 12వ తేదీన నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ (పి&పి) శ్రీ బి.భాస్కరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథి స్కౌట్స్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్కౌట్స్&గైడ్స్ మార్చ్ ఫాస్ట్ నిర్వహించగా ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 'డిస్ట్రిక్ ర్యాలీ హ్యాండ్ బుక్'ను అతిథులు ఆవిష్కరించారు. ఆ తర్వాత స్కౌట్ మాస్టర్ శ్రీ కె.భాస్కర్ రచించి, స్కౌట్ మాస్టర్ శ్రీ ఎస్.సుధాకర్ స్వరపరచి, ఆలపించిన 'డిస్ట్రిక్ట్ ర్యాలీ గీతాన్ని' అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (పి&పి) శ్రీ బి.భాస్కర్‌రావు మాట్లాడుతూ క్రమశిక్షణకు, సేవా భావానికి స్కౌట్స్&గైడ్స్ మారుపేరని పేర్కొన్నారు. స్కౌట్స్ ఉద్యమ వ్యాప్తికి, సామాజిక బాధ్యతగా సింగరేణి సంస్థ ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయిస్తూ ప్రోత్సాహిస్తోందని అన్నారు. గత మూడేళ్ళుగా సింగరేణి స్కౌట్స్ 13 మంది 'రాష్ట్రపతి అవార్డులు' సాధించడం అభినందించదగిన విషయమన్నారు. ఐదురోజులపాటు నిర్వహించిన ఈ క్యాంపులో కోల్ బెల్ట్‌లోని ఆరు జిల్లాల నుండి మొత్తం 300 మంది స్కౌట్స్, గైడ్స్, రోవర్స్, రేంజర్స్, కబ్స్, బుల్‌బుల్స్, యూనిట్ లీడర్లు పాల్గొన్నారు. 16వ తేదీన నిర్వహించిన డిస్ట్రిక్ట్ ర్యాలీ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ కె.రవిశంకర్ పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా డి.జి.ఎం. (పర్సనల్) వెల్ఫేర్ & సి.ఎస్.ఆర్ మరియు సింగరేణి స్కౌట్స్ డిస్ట్రిక్ట్ కమీషనర్ శ్రీ బి.ఆర్.దీక్షితులు, భారత స్కౌట్స్&గైడ్స్ తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఏ.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ప్రారంభ, ముగింపు కార్యక్రమాలకు బెల్లంపల్లి ఏరియా డి.జి.ఎం. (పర్సనల్) శ్రీ కె.కిరణ్ అధ్యక్షత వహించారు. కార్పోరేట్ వేల్ఫేర్ వింగ్, పర్సనల్ మేనేజర్ శ్రీ యస్.రమేష్, సింగరేణి కాలరీస్ గుర్తింపు కార్మిక సంఘం (టి.బి.జి.కె.యస్.) ఏరియా ఉపాధ్యక్షులు శ్రీ మర్రోజు శ్రీనివాసరావు, సింగరేణి డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమీషనర్ శ్రీ కె.వి.రమణ, భారత సౌట్స్&గైడ్స్, తెలంగాణ స్టేట్ ట్రైనింగ్ కమీషనర్ (గైడ్స్) శ్రీమతి సుగుణా రాజేంద్రం, అసిస్టెంట్ స్టేట్ సెక్రటరీ శ్రీ ఈ.జాన్‌సామ్యూల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉత్పత్తి లక్ష్యాల సాధనపై సమీక్షా సమావేశం





2018-19 ఆర్థిక సంవత్సరంలో భూగర్భ గనుల్లో యంత్రాలతో తీసే ఉత్పత్తిపై డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ ఎస్.చంద్రశేఖర్ ఇటీవల శ్రీరాంపూర్ ఏరియాలో ఒక ప్రత్యేక మేథోమథన సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగరేణిలో గల 163 ఎస్.డి.ఎల్. యంత్రాల ద్వారా గరిష్ఠ స్థాయిలో ఉత్పత్తి సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన హాజరైన జనరల్ మేనేజర్లు, ఇంజనీర్లు, ఇతర అధికారులతో సమీక్షించారు. ఒక్కొక్క ఎస్.డి.ఎల్. యంత్రం సగటున రోజుకి 134 టన్నుల ఉత్పత్తిని అధిగమించాలని, దీనికి అనుగుణంగా ఏరియా జనరల్ మేనేజర్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ భూగర్భ గనుల్లో నష్టాలను తగ్గించుకుంటూ లాభాల దిశగా ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు శ్రీ రవిశంకర్ (బెల్లంపల్లి), శ్రీ డబ్ల్యు.విజయబాబు (ఆర్.జి.-2), శ్రీ ఎస్.డి.ఎం. సుభాని (శ్రీరాంపూర్), శ్రీ వి.విజయపాల్‌రెడ్డి (ఆర్.జి.-1). శ్రీ రాఘవులు (మందమర్రి), శ్రీ గురవయ్య (భూపాలపల్లి), జి.ఎం. ఎ.స్. శ్రీ బుష్యేంద్రుడు, జనరల్ మేనేజర్ (ఆఫీస్ ఆఫ్ డైరెక్టర్ ఓ.పి.) శ్రీ నిరీక్షణ్‌రాజు తదితరులుపాల్గొన్నారు.

# "మైనింగ్ టు డే" సదస్సులో సింగరేణి స్టాల్‌కు ప్రథమ బహుమతి



స్టాలును ప్రారంభిస్తున్న డైరెక్టర్లు



ఉత్తమ స్టాలు బహుమతి స్వీకరిస్తున్న జి.ఎం. (స్ట్రాటజిక్ మేనేజిమెంట్) శ్రీ ఆంథోనిరాజ

హైద్రాబాద్ హైటెక్స్‌లో జరిగిన "మైనింగ్ టు డే" అంతర్జాతీయ సదస్సు, ఎగ్జిబిషన్‌లో సింగరేణి నెలకొల్పిన స్టాల్ పబ్లిక్ సెక్టార్ విభాగంలో ప్రథమ బహుమతిని సాధించింది. ద్వితీయ బహుమతిని ఎన్.ఎం.డి.సి. గెలుపొందింది. సింగరేణి ఏర్పాటు చేసిన స్టాలులో వివిధ రకాల మైనింగ్ పద్ధతులను తెలిపే వర్కింగ్ మోడల్స్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రులు జోగురామన్న, జగదీష్‌రెడ్డి సైతం ఈ స్టాల్‌ను సందర్శించి ప్రశంసలు కురిపించారు. సదస్సు చివరి రోజు ఫిబ్రవరి 16వ తేదీ సాయంత్రం జరిగిన ముగింపు వేడుకలో మంత్రులు జోగు రామన్న జగదీష్‌రెడ్డిల నుండి జి.ఎం. (ఎస్.ఎం.) శ్రీ ఆంథోనిరాజా ప్రథమ బహుమతిని అందుకొన్నారు. అంతర్జాతీయ స్థాయి సదస్సులో సింగరేణి సంస్థ ప్రథమ బహుమతిని అందుకోవడం ఇదే ప్రథమం. డైరెక్టర్ (పి&పి) శ్రీ బి.భాస్కర్‌రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ యస్. చంద్రశేఖర్, డైరెక్టర్ (ఇ&ఎం) శ్రీ యస్.శంకర్‌లు స్టాల్‌ను సందర్శించి దీనికి కృషి చేసిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.



ఎగ్జిబిషన్‌లో అందరినీ ఆకర్షించిన మన స్టాలు

# ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో సింగరేణి సేవా సమితి స్టాల్‌కు ద్వితీయ బహుమతి

హైద్రాబాద్‌లో జనవరి 1వ తేదీ నుండి నిర్వహిస్తున్న 78వ ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన సింగరేణి సేవా సమితి స్టాల్‌కు ఉత్తమ అలంకరణ (డెకోరేషన్) విభాగంలో ద్వితీయ బహుమతి లభించింది. సోమవారం (ఫిబ్రవరి 12వ తేదీ) రాత్రి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ ఏ.పి.జితేందర్‌రెడ్డి గారి చేతులమీదుగా అవార్డును, ప్రశంసా పత్రాన్ని సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్) మరియు సింగరేణి సమితి ఉపాధ్యక్షులు శ్రీ జె.నాగయ్య మరియు శ్రీమతి రజినీ నాగయ్యలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ వ్యాప్త కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ మరియు చీఫ్ లైజన్ ఆఫీసర్ శ్రీ కె.భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాలలో స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకొన్న మహిళలు తమ ఉత్పత్తులను అమ్మడం కోసం సింగరేణి సేవా సమితి గత కొన్ని సంవత్సరాలుగా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో ఒక ప్రత్యేక స్టాల్‌ను నిర్వహిస్తోంది. ఈ స్టాల్‌లో ప్రతిఏటా లక్షలాది రూపాయల అమ్మకాలు జరుగుతున్నాయి.




ఉత్తమ స్టాలు బహుమతి అందుకొంటున్న జి.ఎం. (సి.డి.ఎన్.) శ్రీ జె.నాగయ్య, సి.ఎల్.ఓ. శ్రీ కె.భూమారెడ్డి



స్టాలును ప్రారంభించిన జి.ఎం. (సిడిఎన్) శ్రీ జె.నాగయ్య, శ్రీమతి రజనినాగయ్య

# రామగుండం-1 వర్క్‌షాపులో మోడల్ క్యాంటీను ప్రారంభం




మోడల్ క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న శ్రీ జె.పవిత్రన్ కుమార్ డైరెక్టర్ పా&మరియు ఫైనాన్స్

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్‌రావు గారి ఆదేశం మేరకు అన్ని గనుల్లో ఆధునీకరించిన క్యాంటీన్ల ఏర్పాటు, మంచి ఆహార పదార్థాల సరఫరా చేయాలని సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారు ఇచ్చిన ఆదేశంపై ఏరియా యాజమాన్యాలు తగిన విధంగా చర్యలు తీసుకొంటున్నాయి. రామగుండం-1 ఏరియా యాజమాన్యం స్థానిక వర్క్‌షాపులో ఒక మోడల్ క్యాంటీన్‌ను నిర్మించింది. దీనిని డైరెక్టర్ (పా మరియు ఫైనాన్స్) శ్రీ జె.పవిత్రన్ కుమార్, డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎస్.చంద్రశేఖర్‌లు ఇటీవల ప్రారంభించారు. కార్యక్రమానికి జి.ఎం. శ్రీ వి.విజయపాల్‌రెడ్డి స్వాగతం పలికారు. గుర్తింపు కార్మిక సంఘం నాయకులు శ్రీ బి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. ఆధునిక మోడల్ క్యాంటీను ఏర్పాటుపై కార్మికులు హర్షం ప్రకటించారు.

# భూపాలపల్లిలో నూతన కమ్యూనిటీ హాలుకు భూమిపూజ



కమ్యూనిటీ హాలుకు భూమిపూజ నిర్వహిస్తున్న డైరెక్టర్ (పి&పి) శ్రీ బి.భాస్కర్‌రావు

భూపాలపల్లి ఏరియా 1000 క్వార్టర్స్ 8 ఇంక్లైన్ కాలనీ మంజూర్‌నగర్ నందు ఫిబ్రవరి 18వ తేదీన కమ్యూనిటీ హాలుకు భూమిపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ (పి&పి) శ్రీ బి.భాస్కర్‌రావు దంపతులు, శ్రీ కె.గురువయ్య జనరల్ మేనేజర్ దంపతులు హాజరై భూమిపూజ చేయడం జరిగింది. అనంతరం డైరెక్టర్ గారు మాట్లాడుతూ సింగరేణితోనే భూపాలపల్లికి ఉజ్వల భవిష్యత్ ఉందని, నూతనంగా చేపట్టిన కమ్యూనిటీహాల్ నిర్మాణం ఒక కోటి 18 లక్షల రూపాయల వరకూ ఖర్చు అవుతుందనీ, ఇది మరో 9 నెలల్లో పూర్తి అవుతుందన్నారు. ఈ కాలనీ ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతున్నందుకు ఏరియా అధికారులకు అభినందనలె తెలిపారు. కార్మికుల సంక్షేమానికి సింగరేణి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తోందని. అందులో భాగంగానే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నామని అన్నారు. ఏరియాలోని కె.టి.కె.-5 లాంగ్‌వాల్, కె.టి.కె. ఓ.సి.-3 గనులను త్వరలో చేపట్టబోతున్నామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీమతి ఉమాభాస్కర్‌రావు, శ్రీమతి స్వరూప గురువయ్య, ఎస్వోటు జి.యం. శ్రీ కె.పద్మనాభరెడ్డి, ఎ.జి.యం. శ్రీ కిషోర్, సివిల్ ఇఇ శ్రీ అశోక్‌రెడ్డి, కె.టి.కె.-1 ఏజెంట్ శ్రీ టి.వెంకట్రామరెడ్డి, కె.టి.కె.-5 ఏజెంట్ శ్రీ టి.వి.రావు, కె.టి.కె.ఓసి ఏజెంట్ శ్రీ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ ఖని-3 నూతన గనికి భూమిపూజ



కె.టి.కె.-3 గనికి భూమిపూజ నిర్వహించిన జి.ఎం. శ్రీ గురువయ్య

భూపాలపల్లి ఏరియాలో కె.టి.కె.-3 నూతన భూగర్భ గనికి మార్చి 3 తేదీన భూమిపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ కె.గురువయ్య విచ్చేసి పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ ఈ నూతన గని ద్వారా ఏటా 10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందన్నారు. ఎక్కువ ఉత్పత్తిని తీయడానికి నూతన టెక్నాలజీని వాడనున్నట్లు తెలిపారు. ఈ గని ద్వారా భవిష్యత్తులో 1000 మందికి ప్రత్యక్షంగా 400 మందికి పరోక్షంగాను ఉపాధి కలుగనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.టి.కె. ఓ.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రఘుపతి, శ్రీ డా॥ యం.రాజేంద్రప్రసాద్ పి.యం., శ్రీ కిషోర్ గంగా ఇ&ఎం ఎ.జి.యం. శ్రీ అప్పారావు, ఐ.ఇ.డి. ఎ.జి.యం. శ్రీ టి.వి.రావు, కె.టి.కె.-5 ఏజెంట్, శ్రీ బి.రవిందర్, ఎఎస్ఓ శ్రీ బాలరాజు, విలేజ్ అధికారి శ్రీ మధుకర్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ శ్రీ కర్ణ, మరియు అన్ని డిపార్ట్‌మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

# కార్మికులకు ప్రతీ ఆదివారం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు





హైద్రాబాద్‌కు చెందిన సూపర్ స్పెషాలిటీ వైద్యులచేత వైద్య సేవలు పొందుతున్న ఉద్యోగులు, కార్మికులు

సంస్థ ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారి ఆదేశం మేరకు మీ కోసం – మీ ఆరోగ్యం కోసం కార్యక్రమంలో భాగంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియా ఆసుపత్రులలో నెలలోని అన్ని ఆదివారాలలో సూపర్ స్పెషాలిటీ వైద్యుల సేవలను అందించాలని నిర్ణయించడం జరిగింది. ఈ మేరకు వివిధ ఏరియా ఆసుపత్రులలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించడం జరుగుతోంది. సూపర్ స్పెషాలిటీ వైద్యం కోసం ఇప్పటి వరకు హైద్రాబాద్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు వెళ్లే వారికి ఇకపై ఆ అవసరం లేకుండా అక్కడి వైద్యులనే స్థానిక ఏరియా ఆసుపత్రులకు రప్పించి సేవలు అందించడం జరుగుతోంది.

ఈ విధంగా నెలలో 4 వారాలు, కార్మికుల వద్దకే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం కోరుతోంది. గతంలో కేవలం ఏడాదిలో రెండు సార్లు మాత్రమే హైద్రాబాద్‌కు చెందిన సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణుల చేత కార్మిక కాలనీల్లో వైద్యం అందించడం జరిగింది. కానీ సి&ఎం.డి శ్రీ ఎన్.శ్రీధర్ గారి ఆదేశంపై ఇప్పుడు నెలలో నాలుగు ఆదివారాలు కూడా 5 ఏరియా ఆసుపత్రుల్లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించడం జరుగుతోంది. ఇదొక అద్భుతమైన అవకాశం. హైద్రాబాద్‌కు వెళ్లి, సూపర్ స్పెషాలిటీ వ్యైద్యుల అపాయింట్‌మెంట్ తీసుకొని వైద్య సేవలకు పడిగాపులు పడేకన్నా, కార్మిక ఏరియాలకే సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు వస్తున్నందున, వైద్య సేవలు పొందడం ఎంతో సౌకర్యవంతమైన విషయం. ఈ ప్రత్యేక వైద్య సేవలు పొందాలంటే ముందుగా ఉద్యోగులు, లేదా వారి కుటుంబ సభ్యులు, లేదా తల్లి దండ్రులు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారి ఆదేశంపై ఏఏ వైద్య సేవలు ఎప్పుడెప్పుడు ఏఏ ఏరియా ఆసుపత్రుల్లో అందిస్తున్నారో వివరిస్తూ ఈ ప్రత్యేక సమాచారం అందిస్తున్నాం. వైద్య సేవలందించే ప్రముఖ ఆసుపత్రులు నిమ్స్, కామినేని, కేర్, మాక్సికేర్, అవేర్ గ్లోబల్, అపోలో, ఆదిత్య, డక్కన్, ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, ప్రతిమా, విరించి, ప్రైమ్, సన్‌షైన్, సిటిజన్, ఎస్.వి.ఎస్.న్యూరో, ఆసుపత్రులు ఉన్నాయని ఈ సౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సి.ఎం.ఓ డా॥ మంథా శ్రీనివాస్ కోరుతున్నారు.



| క్ర. సం. | స్పెషలిస్టు డాక్టర్లు | కొత్తగూడెం ఆసుపత్రి | | | | రామగుండం ఆసుపత్రి | | | | రామకృష్ణాపూర్ ఆసుపత్రి | | | | భూపాలపల్లి ఆసుపత్రి | | | | బెల్లంపల్లి ఆసుపత్రి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 1వ ఆది | 2వ ఆది | 3వ ఆది | 4వ ఆది | 1వ ఆది | 2వ ఆది | 3వ ఆది | 4వ ఆది | 1వ ఆది | 2వ ఆది | 3వ ఆది | 4వ ఆది | 1వ ఆది | 2వ ఆది | 3వ ఆది | 4వ ఆది | 4వ ఆదివారం |
| 1. | కార్డియాలజిస్టులు (గుండె జబ్బుల స్పెషలిస్టులు) | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | — | ✓ | ✓ |
| 2. | న్యూరాలజిస్టులు (నరాల వ్యాధుల స్పెషలిస్టులు) | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | — | ✓ | ✓ | — | ✓ | ✓ |
| 3. | యూరాలజిస్టులు (మూత్ర సంబంధ స్పెషలిస్టులు) | ✓ | — | — | — | ✓ | — | ✓ | — | ✓ | — | ✓ | — | ✓ | — | — | — | — |
| 4. | గ్యాస్ట్రో ఎంటిరాలజిస్టులు (జీర్ణవ్యవస్థల స్పెషలిస్టులు) | ✓ | — | ✓ | — | ✓ | — | ✓ | — | ✓ | — | ✓ | — | — | — | — | — | — |
| 5. | ఆంకాలజిస్టులు (క్యాన్సర్ వ్యాధుల స్పెషలిస్టులు) | — | — | ✓ | — | — | — | — | — | — | — | — | — | — | — | — | — | — |
| 6. | నెఫ్రాలజిస్టులు (మూత్రపిండాల స్పెషలిస్టులు) | ✓ | — | ✓ | — | ✓ | — | ✓ | — | ✓ | — | ✓ | — | ✓ | — | — | — | — |

✓ స్పెషలిస్టుల సేవలు అందించు రోజులు     — స్పెషలిస్టుల సేవలు లేని రోజులు

# పాత స్క్రాప్‌తో జనరేటర్ తయారుచేసిన వర్క్‌షాప్ ఉద్యోగులు




కంపెనీపై అభిమానంతో, సంస్థకు ఏ విధంగా లాభం చేకూర్చాలి అనే ఆలోచనతో మణుగూరుకు చెందిన సింగరేణీయులు ఒక మంచిపని చేపట్టి శభాష్ అనిపించుకొంటున్నారు. సాధారణంగా కాల పరిమితి తీరిన యంత్రాలను స్క్రాప్‌గా గుర్తించి పాత ఇనుముగా అమ్మిస్తుంటారు. కానీ స్క్రాపు అయిన యంత్రాలలో కొన్ని భాగాలు బాగానే పనిచేస్తుండే అవకాశాలున్నాయి. ఇటువంటి భాగాలను పాత ఇనుము కింద అమ్మి వేయడం కన్నా వాటిని వినియోగించి మిషన్స్‌ను తయారు చేయవచ్చనీ, తద్వారా లక్షలాది రూపాయలు ఆదాచేయవచ్చు అన్న ఆలోచన మణుగూరు ఏరియా వర్క్‌షాపు అధికారులకు కార్మికులకు కలిగింది. దీనితో వారు పై అధికారుల అనుమతి తీసుకొని సేఫ్టీ ఫీచర్స్‌లో ఏ మాత్రం రాజీపడకుండా ఒక భారీ జనరేటర్‌ను తయారు చేశారు. పి.కె.-1 ఇంక్లైన్‌లో గల పాత జనరేటర్‌నందు ఉన్న యస్.టి.743 ఇంజన్ నుండి కొన్ని భాగాలను, యస్.టి.855 నుండి కొన్ని భాగాలను బి.సి.380 హెచ్.పి. ఇంజన్‌కు అమర్చి పాత ఆల్టర్‌నేటర్‌ను వాడుకొని కొత్తగా ఒక జనరేటర్‌ను రూపొందించారు. ఈ విధంగా వీళ్ల రూపుదిద్దిన జనరేటర్‌తోఒక అండర్ గ్రౌండ్ మైన్ విద్యుత్తు అవసరాలను తీర్చవచ్చును. దీని ద్వారా 125 హెచ్.పి. మోటార్స్‌ను, వెంటిలేషన్ ఫ్యాన్‌ను నడపవచ్చును మరియు ఇతర అవసరాలకు వాడుకొనవచ్చును. కొత్తగా ఏర్పాటు అయిన కొండాపురం అండ్ గ్రౌడ్ మైన్ కొరకు దీన్ని రూపొందించడం జరిగింది. పూర్తిగా స్క్రాప్ మెటీరీయల్ వాడి అన్ని సేఫ్టీ ఫీచర్స్‌తో వర్క్‌షాప్‌లోనే ఈ 188 కె.వి.ఏ. జనరేటర్‌ను తయారు చేయడంపై జి.ఎం. శ్రీ సి.హెచ్.నర్సింహ్మారావు అధికారులు, కార్మికులకు తన అభినందనలు తెలిపారు.



# కార్మికునిగా చేరి అధికారిగా ఎదిగి పేరు తెచ్చుకున్న గజేందర్‌రెడ్డి





కంపెనీ పట్ల అపారమైన అభిమానం, పనిపట్ల నిబద్ధత, అంకిత భావంతో కొంతమంది ఉద్యోగులు ఇతరులందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు రామగుండం-3 ఏరియాకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గజేందర్‌రెడ్డి. సింగరేణి సంస్థలో సాధారణ ఎలక్ట్రీషియన్‌గా చేరి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయికి ఎదగటం స్ఫూర్తిదాయకం. శ్రీ వెంగళ గజేందర్‌రెడ్డి సింగరేణి సంస్థలో 1979లో అప్రంటిషిప్ ఎలక్ట్రిషియన్‌గా చేరి అంచెలంచెలుగా ఎదుగుతూ 2008లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా, 2009లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా, 2010లో ఇ3 గా పదోన్నతులు పొందారు. రామగుండం-3 ఏరియాలో గల డ్రాగ్‌లైన్‌కు సంబంధించి పలురకాల రిపేర్లు, మెయింటెనెన్సు వంటివి సమర్థంగా నిర్వహిస్తూ, ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలుగకుండా చూసేవారు. కొన్ని క్లిష్టమైన పనులను తన పైఅధికారుల సూచనలతో చేపట్టడం వలన ప్రైవేటు సంస్థల వారికి లక్షలాది రూపాయలను కంపెనీ చెల్లించే పని లేకుండా, కంపెనీ ఖర్చును పొదుపు చేయగలిగాడు. డ్రాగ్‌లైన్ యంత్రం వల్ల విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేయడం ఒక మంచి రక్షణకు సంబంధించిన చర్య కాగా, విద్యుత్ పొదుపుకు ఇతను చేసిన కొన్ని మార్పులు కంపెనీకి లాభం చేకూర్చాయి. నెలకు 20 వేల రూపాయల వరకు ఆదా చేశారు. ఇలా డ్రాగ్‌లైన్ క్లిష్టమైన రిపేర్ల అవసరమైన రక్షణ, ఆపరేషన్‌లో మోడిఫికేషన్స్ చేయడంలో గజేందర్‌రెడ్డి చొరవ, కృషి, అంకితభావం అత్యంత ప్రశంసనీయం. సాధరణ ఎలక్ట్రిషియన్ స్థాయి నుంచి శ్రీ గజేందర్ రెడ్డి నేడు ఇ.ఇ. స్థాయికి ఎదగడానికి అతని కృషే కారణం. కంపెనీ కోసం అతను చేసిన కృషికి పలు బహుమతులు, అవార్డులు అభించాయి. సింగరేణి సంస్థే కాకుండా భారీ యంత్రాలు సమకూర్చి దేశ విదేశీ కంపెనీలు కూడా బహుమతులు అందించి అతనిని గౌరవించాయి. కంపెనీ వారు 2005లో ఉత్తమ ఉద్యోగిగా, 2015లో సింగరేణి దినోత్సవంలో ప్రత్యేక కృషి అవార్డును బహుకరించారు. శ్రీ గజేందర్ రెడ్డికి అతని భార్య సులోచన ఎంతో సహకరిస్తూ ఉంటారు. గజేందర్ రెడ్డి కార్మికునిగానే కాదు కుటుంబ యజమానిగా కూడా విజయవంతమయ్యారు. పిల్లలు ఇద్దర్ని పై చదువులు చదివించారు. వీరిలో శేషుకుమార్ రెడ్డి (బిటెక్) ఐ.బి.యం.లో టీం లీడర్‌గా పనిచేస్తున్నారు. కుమార్తె స్వాతిరెడ్డి (బిటెక్) బ్యాంక్ ఆఫ్ అమెరికాలో పనిచేస్తున్నారు. కంపెనీకి సేవలు అందించడం, వృత్తి పరంగా ఎదగడం, కుటుంబ పరంగా బాధ్యతలను సమర్థంగా నిర్వహించిన శ్రీ గజేందర్‌రెడ్డి ఒక స్ఫూర్తి దాయక ఉద్యోగిగా ప్రశంసలందుకొన్నారు.

# 198 మంది నిరుద్యోగ యువకులకు ఓల్వో వాహనాలపై శిక్షణ



శిక్షణ పూర్తి చేసుకున్న వారిని అభినందిస్తున్న జి.ఎం. శ్రీ జి.రాజేందర్‌రెడ్డి



బెంగుళూరులో ఓల్వో కేంద్రంలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు

సమీప గ్రామాలలోని నిరుద్యోగ యువకులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో సింగరేణి యాజమాన్యం వివిధ రకాల వృత్తి శిక్షణా కార్యక్రమాలు ఉచితంగా అందిస్తోంది. దీనిలో భాగంగా ఓల్వో వాహనాలపై ఆపరేటర్లుగా పనిచేయడానికి అవసరమైన శిక్షణ అందించాలని నిర్ణయించింది. సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాలకు చెందిన 198 మంది సమీప గ్రామాల యువకులను ఎంపిక చేసి బెంగళూరులో శిక్షణకు పంపించింది కంపెనీ. వీరిలో 132 మంది ఉతీర్ణులై సర్టిఫికెట్లు పొందారు. శిక్షణ పూర్తి చేసుకొన్న అనేకమంది యువకులు ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఓవర్ బర్డెను తొలగించే ప్రైవేటు కాంట్రాక్టర్ల వద్ద ఆపరేటర్లుగా ఉద్యోగాలు చేస్తున్నారు. రామగుండం-3 ఏరియా నుండి ఈ విధంగా మొత్తం 15 మందిని ఎంపిక చేసి శిక్షణకు పంపగా వీరిలో 10 మంది పరీక్షల్లో ఉతీర్ణులయ్యారు. వీరిని ఏరియా జి.ఎం. శ్రీ జి.రాజేందర్‌రెడ్డి అభినందించారు. ఇటువంటి మంచి అవకాశం ఇచ్చిన సింగరేణికి ఉచిత శిక్షణ పొందిన యువకులు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా వివిధ ఏరియాలలో ట్రైనింగ్ పూర్తి చేసుకొని సర్టిఫికేట్లు పొందినవారిని సంబంధిత ఏరియా జి.ఎం.లు అభినందించారు.



“కంపెనీ మా కోసం ఇంత ఖర్చు చేసి ఓల్వో ఆపరేటర్లుగా శిక్షణ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది. బయట ఇటువంటి శిక్షణ పొందాలంటే మాకు వేల రూపాయల ఖర్చు అవుతుంది. ఆ భారం మాపై పడకుండా సహాయం చేసిన కంపెనీకి ధన్యవాదాలు.”

– అబ్దుల్ అజీజ్

“మా తండ్రి వ్యవసాయదారుడు. ఏదన్న ఉద్యోగం చేయాలని అనుకొనేవాడిని. కంపెనీ వాళ్లు ఓల్వో మీద ఆపరేటర్‌గా ఉచిత శిక్షణ ఇస్తున్నారని తెలిసి ధరఖాస్తు చేసుకొన్నాను. బెంగళూరులో శిక్షణ పూర్తి చేసుకొన్నాను. ఇప్పుడు నేను ఓల్వో ఆపరేటర్‌గా ఉద్యోగం సంపాదించు కోబోతున్నందుకు ఆనందంగా ఉంది. సింగరేణి కంపెనీకి మేం రుణపడి ఉంటాం.”

– కమలాకర్



# సింగరేణి ఇచ్చిన ఉచిత శిక్షణ వల్లే ఆర్మీలో ఉద్యోగం సంపాదించాం

“సింగరేణిన సంస్థ సేవా సమితి ద్వారా మాకు 2 నెలల పాటు ఇచ్చిన ఉచిత శిక్షణ వల్లనే మేం ఆర్మీలో ఉద్యోగాలు పొందగలిగాం. సింగరేణికి ధన్యవాదాలు” అంటున్నారు రామగుండం-2 ఏరియా సమీప గ్రామాలకు చెందిన యువకులు. ఇటీవల నిర్వహించిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో సింగరేణి ద్వారా శిక్షణ పొందిన వారిలో నిఖిల్, సతీష్, హరీష్, శ్రావణ్‌లు వివిధ రకాల పరీక్షల్లో నెగ్గి చివరికి ఆర్మీలో ఉద్యోగాలు సంపాదించగలిగారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ డబ్ల్యు.విజయబాబు ఆర్మీకి ఎంపికైన యువకులను ఇటీవల తన ఛాంబర్‌లో ఘనంగా సన్మానించి అభినందించారు. ఎంపికైన వారిలో చాలా మంది వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వారే ఉన్నారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు బయట శిక్షణను తీసుకొంటే 10 నుండి 20 వేల రూపాయల ఖర్చు అవుతుందనీ, కానీ సింగరేణి ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాక, ప్రతిరోజూ గుడ్లు, పాలు వంటివి అందించి మంచి శరీరదారుఢ్యం పొందేలా చూసిందని యువకులు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగంతో పాటు దేశ రక్షణకు పాటుపడే అవకాశం దొరికినందుకు చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ద్వారా గత ఏడాది మొత్తం 300 మందికి ఆర్మీ రిక్రూట్‌మెంట్ కోసం ఉచిత శిక్షణ ఇవ్వగా వీరిలో 88 మంది శరీరదారుఢ్య పరీక్షల్లో పాసై తదుపరి పరీక్షలు ఎంపికయ్యారు. గత పదేళ్ల కాలంలో సింగరేణి సంస్థ 17,739 మందికి ఉచిత ఆర్మీ శిక్షణ ఇవ్వగా వీరిలో 1909 మంది శరీరదారుఢ్య పరీక్షల్లో నెగ్గి ఉద్యోగాలకు ఎంపికయ్యారు.



ఆర్మీలో ఉద్యోగాలు పొందిన వారిని సన్మానిస్తున్న జి.ఎం. డబ్ల్యు.విజయబాబు

## ఆర్మీకి ఎంపికైన ఆర్.జి.-2 ప్రాంత యువకులు



నిఖిల్



సతీష్



హరీష్



శ్రావణ్

# సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత ఉపాధి అవకాశ శిక్షణలు

సింగరేణి సంస్థ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశ శిక్షణలు అనేకం ఉచితంగా అందిస్తోంది. మోటారు డ్రైవింగు శిక్షణ కార్యక్రమాన్ని ఇటీవల మన డైరెక్టర్లు శ్రీ జె.పవిత్రన్‌కుమార్, శ్రీ ఎస్.చంద్రశేఖర్‌లు శ్రీరాంపూర్‌లో ప్రారంభించారు. అలాగే మహిళలకు కూడా ఉచిత డ్రైవింగ్ శిక్షణ సింగరేణి వ్యాప్తంగా పలు ఏరియాల్లో అందిస్తున్నారు. అలాగే టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్స్, కంప్యూటర్, డి.టి.పి. శిక్షణ వంటివి అనేకం అందిస్తుంది. సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ పొందిన అనేక మంది స్వంతగా యూనిట్లు పెట్టుకొని ఉత్పత్తులు సాధిస్తూ ఎంతోకొంత సంపాదించుకొంటున్నారు. ఈ సారి తొలిసారిగా మహిళలకు కూడా డ్రైవింగ్ శిక్షణను ప్రారంభించడం జరిగింది. స్వయం ఉత్పత్తులను అమ్ముకోవడానికి యాజమాన్యం అవకాశం కల్పిస్తోంది.


డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సంస్థ డైరెక్టర్లు


బెల్లంపల్లిలో


శ్రీరాంపూర్‌లో


రామగుండం-1లో


మందమర్రిలో


భూపాలపల్లిలో


రామగుండం-3లో


మణుగూరులో


రామగుండం-2లో


ఇల్లందులో


కార్పోరేట్‌లో


కొత్తగూడెంలో

# ఆర్&ఆర్ యువకుల కోసం ప్రత్యేక వాలీబాల్ టోర్నమెంట్





బెల్లంపల్లి ఏరియా గోలేటి శ్రీ భీమన్న స్టేడియం గ్రౌండ్‌లో ఈ నెల 5న తొమ్మిది ఆర్&ఆర్ సెంటర్స్ యువకుల కొరకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించినారు. ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ కె.రవిశంకర్ క్రీడా జెండాను ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తొమ్మిది ఆర్&ఆర్ సెంటర్ల నుండి వచ్చిన క్రీడా కారులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ పోటీలలో ఒంటిమామిడి, చోపిడి, రాంబాబుగూడ, సాలెగూడ, గిన్నెధరి, థాంపూర్, చిర్రకుంట, కేస్లాపూర్, ఇందిరానగర్‌లనుండి సుమారు 100 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరియా జి.యం. మాట్లాడుతూ సింగరేణి గనుల ఏర్పాటుతో భూములు కోల్పోయిన గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఏరియాలోని ఖైరగూడ, డోర్లి-1,2, బెల్లంపల్లి ఓసిపి-2 ప్రభావిత గ్రామాలను అన్ని విధాలుగా ఆదుకున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోనే 36 మంది యువకులకు వోల్వో డ్రైవింగ్ శిక్షణను బెంగళూరులో ఇప్పించామన్నారు. పి&ఆర్ యువకుల కొరకు గత నెలలో మోటార్ డ్రైవింగ్ శిక్షణ ఇప్పించామన్నారు. అనంతరం పోటీపోటీగా జరిగిన పోటీలలో ఒంటిమామిడి జట్టు విజయకేతనం ఎగురవేయగా, ద్వితీయ బహుమతితో దాంపూర్ జట్టు నిలిచింది. తదుపరి అన్ని సెంటర్ల వారికి వాలీబాల్ మరియు నెట్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జి.యం. శ్రీ యం.శ్రీనివాస్, ఇంచార్జ్ డిజియం పర్సనల్ శ్రీ బి.సుదర్శనం, డి.వై.పి.యం.లు ఎ.రాజేశ్వర్, ఎల్.రామీశాస్త్రి, ప్రాజెక్ట్స్ అధికారి మోహన్‌రెడ్డి, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ హెచ్.రమేష్, డబ్ల్యు.పి.యస్. & జి.ఎ. కో-ఆర్డినేటర్ చంద్రకుమార్, పిఇటి భాస్కర్, పగ్గ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి ఏరియా సారంగపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం



మెగా వైద్య శిబిరం ప్రారంభిస్తున్న జి.ఎం. రాఘవులు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

మందమర్రి ఏరియా సింగరేణి యజమాన్యం ఆధ్వర్యంలో మండలంలోని సారంగపల్లి గ్రామంలో ఫిబ్రవరి 4వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ యం.రాఘవులు ప్రారంభించారు. సారంగపల్లి, చిర్రకుంట, పొన్నారం, మామిడిగట్టు, వెంకటాపూర్, శంకర్‌పల్లి, తుర్కపల్లి గ్రామాల నుండి 1200 మంది గ్రామస్థులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు పొందారు. వీరందరి కోసం ప్రత్యేక వాహనాలను సింగరేణి యాజమాన్యం సమకూర్చింది. రామకృష్ణాపూర్, గోదావరిఖని నుండి విచ్చేసిన 27 మంది ప్రత్యేక వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరితో పాటు పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలకు వచ్చిన గ్రామస్థులకు అల్పాహారం, భోజన సౌకర్యాలను సింగరేణి యాజమాన్యం కల్పించింది. ఈ వైద్య శిబిరం ఉదయం 9గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు కొనసాగింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి సహకరించిన వైద్యులకు, పారా మెడికల్ సిబ్బందికీ, రెస్క్యూ సిబ్బందికి, స్కౌట్ &గైడ్స్ విద్యార్థినివిద్యార్థులకు, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ యం.రాఘవులు జ్ఞాపికలను అందజేశారు. అలాగే గ్రామస్థులకు సింగరేణి ఆధ్వర్యంలో రూపొందించిన 'ఆరోగ్య శ్రీ' పుస్తకాలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జి.యం. శ్రీ వెంకటేశ్వర్లు, కె.కె.ఓ.సి. పి.ఓ. శ్రీ వి.రామ్మూర్తి, కెకె-6 పిఓ శ్రీ జి.నాగేశ్వర్‌రావు, సియంఓఎఐ అధ్యక్షులు డి.సంజీవరెడ్డి, ఆర్‌కెపి ఏరియా సూపరింటిండెంట్ శ్రీ కె.కిషన్‌రావు, డిజియం (పర్సనల్) శ్రీ పి.గోవిందరాజు, హెల్త్ ఆపీసర్ శ్రీ లోకనాథ్‌రెడ్డి, సర్పంచులు కమల మనోహార్‌రావు, సంజీవరావు, శీలం సూరమ్మ, జి.ఉమాదేవి పాల్గొన్నారు.

## మన ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీ జె.నాగయ్యకు "బెస్ట్ పి.ఆర్. మేనేజర్ - 2018 అవార్డు"

పబ్లిక్ రిలేషన్స్ సోసైటీ ఆఫ్ ఇండియా హైద్రాబాద్ చాప్టర్ వారు ప్రతీ ఏడాది ప్రతిభా వంతుడైన ప్రజా సంబంధాలశాఖ అధికారికి బహుకరించే డాక్టర్ సి.వి.నర్సింహ్మారెడ్డి "బెస్ట్ పి.ఆర్. మేనేజర్ అవార్డు"ను ఈ సారి మన సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్) మరియు ముఖ్య ప్రజాసంబంధాల అధికారి శ్రీ జె.నాగయ్యకు బహుకరించారు. హైద్రాబాద్ టూరిజం హోటల్‌లో ఇటీవల జరిగిన "32వ పబ్లిక్ రిలేషన్స్‌డే" సందర్భంగా ఈ అవార్డును పి.ఆర్. పితామహ శ్రీ సి.వి.నర్సింహ్మారెడ్డి, తెలంగాణా ఎలక్షన్ కమీషనర్ శ్రీ వి.నాగిరెడ్డిలు శ్రీ నాగయ్యను ఘనంగా సన్మానించి అందజేశారు. కార్యక్రమంలో పి.ఆర్.ఎస్.ఐ. అధ్యక్షులు శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి శ్రీమతి అనీజా పాల్గొన్నారు. శ్రీ సి.వి.నర్సింహారెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రజా సంబంధాల నిర్వహణలో చూపుతున్న చొరవను గుర్తిస్తూ సింగరేణి సి.ఆర్.ఓ.ను ఈ ఏడాది బెస్ట్ పి.ఆర్. మేనేజర్ అవార్డుకు కమిటీ వారు ఎంపిక చేశారని ప్రశంసించారు. తనకు లభించిన అవార్డుపై శ్రీ జె.నాగయ్య స్పందిస్తూ ఛైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ సారథ్యంలో తాము చేపట్టిన బహుముఖ ప్రజా సంబంధాల కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించినట్లు తాము భావిస్తున్నామని ధన్యవాదాలు తెలిపారు. జి.ఎం. ఫైనాన్స్ శ్రీ వెంకటరమణ, సి.ఎల్.ఓ. భూమారెడ్డి, డిప్యూటీ మేనేజర్ శ్రీ డి.వెంకటేశం, పి.ఆర్.ఓ. శ్రీ బి.మహేష్, సీనియర్ కమ్యూనికేషన్ ఆఫీసర్ శ్రీ గణాశంకర్ పూజారి, పి.ఆర్.ఎ. కె.వి.రమణ పాల్గొన్నారు.




శ్రీ జె.నాగయ్యను బెస్ట్ పి.ఆర్. మేనేజర్ అవార్డు బహుకరిస్తున్న ముఖ్య అతిథులు

### శ్రీకారం సింగరేణి

శ్రీకారం సింగరేణి
శుభకరం సిరుల వేణి
శ్రమ జీవనాధార పుణ్యపుష్కరిణి
సుఖశోభిత జీవన పావని ॥శ్రీకరం॥

గలగల గోదారి అలల తరంగిణి
గనులలో ఘనమైన మహారాణి
శతవసంతాల వైభవ సామ్రాజ్ఞివి ॥శ్రీకరం॥

శిఖరమెత్తు కార్మిక కీర్తివి
సంపద రాశుల మూర్తివి
మానవాభివృద్ధి ప్రధాతవి
దేశ ప్రగతి ప్రకాశ ప్రమిదవి ॥శ్రీకరం॥

వెన్నెల వెదజల్లె నల్లని జాబిల్లివి
మా చక్కని సింగరేణి వెండి వెలుగులు నిండు పున్నమివి
మము పెంచి పోషించే మా చల్లని తల్లివి
మదిన నిల్చిన కల్పవల్లివి ॥శ్రీకరం॥

**- చుక్కల శ్రీనివాస్,** అసిస్టెంట్ సూపరింటిండెంట్, ఎస్.టి.పి.పి.

### విన్నారయా మీరు కన్నారయా

విన్నారయా మీరు కన్నారయా
వృక్షజాతి చరిత విన్నారయా
పర్యావరణానికి తొలిమెట్టు చెట్టన్న
వృక్ష జాతిని నీవు భక్షించ బోకన్న ॥విన్నా॥

కడుపునిండా నీకు ఆహారమిస్తుంది
దాహాన్ని తీర్చేటి నీరు నీకిస్తుంది
ఉండటానికి నీకు నీడ కల్పిస్తుంది
దహన సంస్కారానికి కలప నీకిస్తుంది ॥విన్నా॥

మేఘాన్ని ఆశించి వర్షాన్ని ఇస్తుంది
భూమి కోతను ఆపి నిలువరిస్తుందన్న
సారవంత ఫలము అందించు నోయన్న
చక్కని భవితవ్య మందించు నోయన్న॥విన్నా॥

శివుడు గరళాన్ని మింగినట్లుగా
కాలుష్యాన్ని ఆది తీసుకొనునోయన్న
ప్రాణ వాయువు మన కందించి మాయన్న
జీవకోటికి జీవనాధారామవుతుంది. ॥విన్నా॥

సింగరేణిలోన సిరులను దీసేటి
కష్ట జీవులు కార్మికన్నలు
ఇంటింటి కొక మొక్కను నాటండి
నాటిన మొక్కను పెంచండిమాయన్న
రేపటి తరాలకు ఆదర్శమవ్వండి ॥విన్నా॥

**- చిట్టూరి యుగంధర్ ,** జె.వి.ఆర్.ఓ.సి., సత్తుపల్లి.

నరనరాల్లో ఉత్తేజం
ధి అంటే ధీ అనే దూకుడు
మెరుపు వేగంతో నిర్ణయాలు, తెలంగాణ ప-
ట్ల అంకితభావంతో అధికోత్పత్తి కై,
శ్రీకారం చుట్టాడు సింగరేణిలో,, సింగరేణి
ధరణిలో ధీరుడై సాగుతుంటే, పరా-
ర్ అవక తప్పదం లేదు పలు సమస్యలకి...!!

- చౌటపల్లి, ప్రభాకర్
యస్.ఇ (ఇ&ఎం), హైద్రాబాద్

సింగరేణి సమాచారం పత్రిక ఎంతో విలువైన సమాచారంలో సాధారణ దినపత్రికలతో పాటు వచ్చే సండే ఎడిషన్ మాదిరిగా ఎంతో బాగుంటుంది. దీనిని నిర్వహిస్తున్న వారికి అభినందనలు. ముఖ్యంగా కలర్ పేజీలతో అన్ని రకాల వార్తలు విపులంగా ఇస్తున్నారు. దీని వలన మేము కంపెనీలో జరిగే సంగతులు తెలుసుకోగలుగుతున్నాం. - రాజేశ్వర్‌రావు, మందమర్రి.

సింగరేణి సమాచారం పత్రిక, సింగరేణీయుల సమాచార ప్రభ ఎంతో ఆకరషణీయంగా తీర్చి దిద్దుతున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం వచ్చిన పత్రికకు ప్రస్తుతం మీరు పంపిణీ చేస్తున్న దానికి ఎంతో తేడాఉంది. ఫోటోలు, వార్తలు, వివరాలు విషయంలో మీరు ఎంతో మంచి మార్పు తీసుకువచ్చారు. ధన్యవాదాలు. - శ్రీమతి అరుణ, గృహిణి, మణుగూరు.

సింగరేణి స్రవంతి టి.వి. ప్రోగ్రాం ఎంతో హైలైట్‌గా ఉంటుంది. వారం వారం సింగరేణిలో సంగతులన్ని కలిపి మాకు అందిస్తున్న కమ్యూనికేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ముఖ్యంగా వార్తలు వివరించే తీరు, చెప్పేవిధానం ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. మేమే కాకుండా వేరే జిల్లాల్లో ఉండే మా బంధువులు కూడా చూసి సంతోషపడుతున్నారు. - మల్లేష్, రామగుండం-1

T NEWS

మీరు చూస్తున్నారా ?

సింగరేణి స్రవంతి

టి - న్యూస్ ఛానెల్ లో
**ప్రతీ ఆదివారం మధ్యాహ్నం 1.30 గం॥లకు**
సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో జరిగే వార్తలు,
ఇంటర్వ్యూలు, సాంస్కృతిక కార్యక్రమాలు,
మొదలైన విశేషాలు - **తప్పక చూడండి**

# సింగరేణి వ్యాప్తంగా ఉత్సాహపూరితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

సింగరేణి వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో అన్ని ఏరియాలలో నిర్వహించారు. హైద్రాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఇ.డి. కోల్ మూమెంట్ శ్రీ బి.కిషన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ల సతీమణులు శ్రీమతి పద్మా శంకర్, శ్రీమతి ఉమాభాస్కర్‌రావులు అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఏరియా జనరల్ మేనేజర్లు, సేవా అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏరియాలలో మహిళలకు ప్రత్యేక ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మహిళా జడ్జీలు, పురపాలక సంఘాల ఛైర్‌పర్సన్స్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో జరిగిన ప్రత్యేక సదస్సులో మహిళల హక్కులపైన, ఆర్థిక స్వావలంబనపైన వక్తలు అవగాహన కల్గించారు. మహిళలు చైతన్య వంతులుగా ఉండాలని, మహిళలపై అరాచకాలను అరికట్టాలని కోరుతూ కొన్ని చోట్ల ర్యాలీలు నిర్వహించారు. మొత్తం మీద సింగరేణి వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి.



హైద్రాబాద్‌లో



కార్పోరేట్‌లో




రామగుండం-3 లో



కొత్తగూడెంలో



మణుగూరులో




బెల్లంపల్లిలో



రామగుండం-2 లో



శ్రీరాంపూర్‌లో



రామగుండం-1 లో



ఇల్లందులో



మందమర్రిలో



భూపాలపల్లిలో

# ప్రగతి పథంలో సింగరేణి



శ్రీరాంపూర్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా సింగరేణిలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌తో మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కె.చంద్రశేఖర్‌రావు గారు



ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ స్థాయి ఆసియా ఫసిఫిక్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవార్డు 2018ని స్వీకరించిన సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌ను అభినందిస్తున్న కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ ఎస్.కె.సింగ్




రామగుండం-1 ఏరియా వర్క్‌షాప్‌లో ఆధునీకరించిన మోడల్ క్యాంటీన్‌ను ప్రారంభోత్సవంతో పాల్గొన్న శ్రీ జె.పవిత్రన్ కుమార్ (డైరెక్టర్ పా), శ్రీ యస్.చంద్రశేఖర్ (డైరెక్టర్ ఆపరేషన్స్), గుర్తింపు సంఘం నాయకులు శ్రీ బి.వెంకట్రావు, జి.యం. శ్రీ వి.విజయపాల్‌రెడ్డి



సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఆవరణలో సమీప గ్రామాల ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగిస్తున్న డైరెక్టర్ ఇ&ఎం. శ్రీ యస్.శంకర్




మందమర్రి ఏరియా శాంతిఖనిలో మ్యాన్‌రైడింగ్ ఛైర్‌లిఫ్ట్ సిస్టంను ప్రారంభిస్తున్న డైరెక్టర్ పి&పి శ్రీ బి.భాస్కర్‌రావు



అత్యధిక బొగ్గు రవాణాతో తమ సత్తాచాటిన కొత్తగూడెం ఏరియా సి.హెచ్.పి. కార్మికులను అభినందిస్తూ బహుమతులను అందజేస్తున్న డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ యస్.చంద్రశేఖర్



బొగ్గు లింకేజీ ఆక్షన్ వివరాలు వినియోగదారులకు తెలియజేసేందుకు హైదరాబాదులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ బి.కిషన్‌రావు (ఇ.డి. కోల్ మూమెంట్)




పి.ఆర్.ఎస్.ఐ. జాతీయస్థాయి 32వ నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ డే సందర్భంగా జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్) మరియు సి.పి.ఆర్.ఓ. శ్రీ జె.నాగయ్యకు ఉత్తమ పి.ఆర్. మేనేజర్ అవార్డును బహుకరిస్తున్న ముఖ్య అతిథులు

Printed & Published by : J. NAGAIAH, CPRO, GM (Co-ordination) on behalf of
The Singareni Collieries Company Ltd., Singareni Bhavan, PB No. 18, Red Hills, Hyderabad - 500 004. Telangana State
040–23142151